www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

మంగళవారం | 13 | అక్టోబర్ | 2026 | పేజీలు: 08




# ఖమ్మంకు ఆధ్యాత్మిక శోభ

ఉభయ రాష్ట్రాల సమ్మిళిత అధ్యాత్మిక కేంద్రం

ఖమ్మంలో కొలువు దీరనున్న శ్రీవారు

వేద మంత్రోచ్ఛారణల నడుమ శాస్త్రోక్తంగా భూమిపూజ

శ్రీవారి ఆలయ నిర్మాణానికి శుభారంభం

త్రిదండి చిన్నజీయర్ స్వామి టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా పవిత్ర క్రతువు

ప్రహరీ గోడ నిర్మాణానికి రూ.3.40 కోట్లు మంజూరు



**ఖమ్మం /అక్షిత బ్యూరో :** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామివారు ఖమ్మంలో కొలువు దీరేందుకు తొలి అడుగు పడింది. తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం జిల్లాలో శ్రీవారి దివ్యాలయ నిర్మాణానికి టీటీడీ సోమవారం శ్రీకారం చుట్టింది. వేద మంత్రోచ్ఛారణలు మంగళవాయిద్యాల నడుమ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామివారు శాస్త్రోక్తంగా భూమిపూజ నిర్వహించారు. ఈ పవిత్ర కార్యక్రమంలో టీటీడీ చైర్మన్ ..మిగతా 2లో




# ప్రజావాణిలోనే భూ రిజిస్ట్రేషన్లు...!

ఫిర్యాదుల వేదిక రిజిస్ట్రేషన్లకు అడ్డా!!

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో భూ రిజిస్ట్రేషన్లు ఎలా?

తహసిల్దార్ తీరుపై ప్రశ్నలు.. బాధ్యత ఎవరిది?

ప్రజల సమస్యలను విని, వాటిని పరిష్కరించేందుకు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమమే ఇప్పుడు పలు ప్రశ్నలకు వేదికగా మారింది.పటాన్‌చెరు మండల ప్రజావాణి కార్యక్రమం కొనసాగుతున్న సమయంలో అదే హాలులో భూ రిజిస్ట్రేషన్లు జరిగినట్లు వెలుగులోకి వచ్చిన వివరాలు చర్చనీయాంశంగా మారాయి. ప్రజల ఫిర్యాదులు స్వీకరించి పరిష్కార మార్గాలు చూపాల్సిన సమయంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఏమొచ్చిందన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి

7




# వెట్టిచాకిరి నిర్మూలిద్దాం

నిర్మూలనపై విస్తృత అవగాహన కల్పించాలి

కలెక్టర్ ఖుష్బూ గుప్తా



**మహబూబ్ నగర్,అక్షిత న్యూస్:** వెట్టిచాకిరీ నిర్మూలన, కార్మికుల హక్కుల పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రచార కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో 'స్వేచ్ఛా రథం' ప్రచార వాహనాన్ని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వెట్టిచాకిరీకి గురవుతున్నచేయండి కార్మికులను గుర్తించి, వారికి విముక్తి కల్పించడంతో పాటు తగిన పునరావాసం అందించి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వ్యవసాయం, ఇటుక బట్టీలు, ఆక్వాకల్చర్, గనులు ..మిగతా 2లో




# ప్రజల పక్షాన జర్నలిజం

ప్రజల నమ్మకమే మీడియా బలంఫోర్త్

ఎస్టేట్ పాత్ర అత్యంత కీలకం

మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి



**త్రిపురారం/ సాగర్, అక్షిత ప్రతినిధి :** ప్రజా ప్రయోజనాలను కాంక్షించేదిగా ఫోర్త్ ఎస్టేట్ ఉండాలని రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తెలంగాణ మీడియా ..మిగతా 2లో

## వెట్టిచాకిరి నిర్మూలిద్దాం

మొదటి పేజీ తరువాయి...



క్వారీల వంటి అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల పరిస్థితులను పరిశీలిస్తూ, వెట్టిచాకిరీ బాధితులను గుర్తించడంలో సంబంధిత శాఖల అధికారులు చురుగ్గా వ్యవహరించాలని పేర్కొన్నారు. 'స్వేచ్ఛా రథం' జిల్లా వ్యాప్తంగా పర్యటిస్తూ వెట్టిచాకిరీ నిర్మూలన, కార్మికుల హక్కులు, కార్మికులపై జరిగే దోపిడీని అరికట్టే మార్గాలపై ప్రజలకు అవగాహన కల్పించనుంది. సమాచార, విద్య, ప్రచార సామాగ్రి ద్వారా కార్మికులకు చట్టపరమైన హక్కులు, ప్రభుత్వ రక్షణ వ్యవస్థలపై చైతన్యం కల్పించనున్నారు. వెట్టిచాకిరీ లేదా కార్మికుల దోపిడీకి సంబంధించిన సమాచారం అందించేందుకు, సహాయం పొందేందుకు టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్ 080-69434343 ను సంప్రదించాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో ఈ ప్రచార కార్యక్రమం కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సాయి శివానీ,కార్మిక శాఖ ఇంచార్జి అసిస్టెంట్ కమిషనర్ మహమ్మద్ అల్తాఫ్, మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారి జరీనా, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పీఎం ధన్-ధాన్య కృషి యోజన అమలులో నాగర్‌కర్నూల్‌కు జాతీయ గుర్తింపు

### కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

### జాతీయ స్థాయి మైలురాయి వేడుకలకు హాజరైన జిల్లా ప్రతినిధుల బృందం




నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి: వ్యవసాయ రంగ అభివృద్ధి, రైతుల ఉత్పాదకత పెంపు, వ్యవసాయ అనుబంధ రంగాల బలోపేతమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి ధన్-ధాన్య కృషి యోజన (పీఎండీడీకేవై) పథకం అమలులో నాగర్‌కర్నూల్ జిల్లాకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది.

ఈ పథకం అమలుకు సంబంధించి న్యూఢిల్లీలో నిర్వహించిన జాతీయ స్థాయి మైలురాయి వేడుకల్లో జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అవార్డు అందుకున్నారు. సోమవారం న్యూఢిల్లీలోని ఎన్ఎస్‌సీ కాంప్లెక్స్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ చేతుల మీదుగా జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ పురస్కారాన్ని స్వీకరించారు.

దేశంలో వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు రైతుల ఆదాయాన్ని పెంపొందించడం, పంటల ఉత్పాదకతను మెరుగుపరచడం, వ్యవసాయ అనుబంధ రంగాల్లో సమగ్ర అభివృద్ధి సాధించడం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ధన్-ధాన్య కృషి యోజనను అమలు చేస్తోంది. వ్యవసాయ రంగంలో ఎదురవుతున్న సమస్యలను అధిగమిస్తూ రైతులకు మెరుగైన సాగు అవకాశాలు కల్పించేందుకు ఈ పథకం ద్వారా పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యం కల్పిస్తున్నారు. వ్యవసాయ ఉత్పాదకత పెంపు, సాగునీటి వనరుల సమర్థ వినియోగం, పంటల దిగుబడుల మెరుగుదల, ఆధునిక వ్యవసాయ పద్ధతుల ప్రోత్సాహం, రైతులకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకురావడం వంటి అంశాలు వ్యవసాయాభివృద్ధిలో కీలకంగా నిలుస్తున్నాయి. ఈ లక్ష్యాలను సాధించేందుకు ప్రభుత్వ శాఖలు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, రైతులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉంది. ప్రధానమంత్రి ధన్-ధాన్య కృషి యోజన పథకం అమలులో ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా న్యూఢిల్లీలో జాతీయ స్థాయి మైలురాయి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాగర్‌కర్నూల్ జిల్లా నుంచి నలుగురు సభ్యులతో కూడిన ప్రతినిధుల బృందం హాజరైంది. జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్‌తో పాటు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి యశ్వంత్ రావు, కృషి విజ్ఞాన కేంద్రం వ్యవసాయ శాస్త్రవేత్త ఓ శైలా, ప్రగతిశీల రైతు రాజేందర్ రెడ్డి ఈ బృందంలో పాల్గొన్నారు.

# ఖమ్మంకు ఆధ్యాత్మిక శోభ

మొదటి పేజీ తరువాయి...

బీఆర్ నాయుడు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

### వేదమంత్రాల సాక్షిగా ఆధ్యాత్మిక శుభారంభం

ఆగమ శాస్త్ర సంప్రదాయాలకు అనుగుణంగా ముందుగా హోమాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు భూమిపూజ ప్రదేశాన్ని సంప్రోక్షణ చేసిన అనంతరం వేద మంత్రోచ్ఛారణల మధ్య భూమిపూజ నిర్వహించారు. ఈ పవిత్ర ఘట్టం అనంతరం చిన్నజీయర్ స్వామివారితో కలిసి టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు శ్రీవారి ఆలయ నిర్మాణ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.

ఖమ్మం ప్రాంత భక్తులకు శ్రీవారి దివ్యదర్శన భాగ్యాన్ని చేరువ చేయడంతో పాటు సనాతన ధర్మ ప్రచారాన్ని విస్తృతం చేయాలనే లక్ష్యంతో ఈ ఆలయాన్ని నిర్మించనున్నారు.

### 20.04 సెంట్ల భూమి కేటాయింపు ప్రహరీకి రూ.3.40 కోట్లు

ఖమ్మం అర్బన్ మండలం దంసలాపురం రెవెన్యూ గ్రామ పరిధిలోని సర్వే నంబరు 408/2లో తెలంగాణ ప్రభుత్వం ఆలయ నిర్మాణం కోసం 20.04 సెంట్ల భూమిని కేటాయించింది. ఈ భూమికి రక్షణగా ప్రహరీ గోడ నిర్మాణం కోసం టీటీడీ రూ.3.40 కోట్లు మంజూరు చేసింది. అవసరమైన నిధులతో ప్రధాన ఆలయ నిర్మాణ పనులను టిటిడి చేపట్టనుంది.

### ప్రధాన ఆలయంతో పాటు ఉపాలయాలు రాజగోపురం నిర్మాణం





ఖమ్మంలో నిర్మించనున్న ఈ దివ్యక్షేత్రంలో శ్రీ వేంకటేశ్వర స్వామివారి ప్రధాన ఆలయంతో పాటు ఉపాలయాలు రాజగోపురం పోటు (వంటశాల) ప్రాకారం తదితర నిర్మాణాలు చేపట్టనున్నారు. ఆలయ నిర్మాణం పూర్తయితే ఖమ్మం ప్రాంత భక్తులకు శ్రీవారి దర్శనం మరింత చేరువ కావడంతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలు ధార్మిక ప్రచారానికి ఈ క్షేత్రం ప్రధాన కేంద్రంగా నిలవనుంది.

### రెండు తెలుగు రాష్ట్రాలను అనుసంధానించే ఆధ్యాత్మిక కేంద్రం : చిన్నజీయర్ స్వామి

చిన్నజీయర్ స్వామివారు ఖమ్మం ప్రజలకు మంగళాశాసనాలు అందిస్తూ ఖమ్మం నగరం రెండు తెలుగు రాష్ట్రాలను ఆధ్యాత్మికంగా అనుసంధానించే కేంద్రంగా ఎదగాలని ఆకాంక్షించారు. శ్రీనివాసుడి కుటుంబ సభ్యులుగా భావించి ప్రతి ఒక్కరూ ఆలయ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రజలకు అరిష్టాలు తొలగి, పాడిపంటలతో పల్లెలు సుభిక్షంగా వర్ధిల్లాలని ఆశీర్వదించారు. భక్తుల సహకారంతో ఆలయ నిర్మాణం పూర్తయి ఖమ్మం ఆధ్యాత్మిక వైభవానికి చిరునామాగా నిలవాలని ఆకాంక్షించారు.

### దేశవ్యాప్తంగా శ్రీవారి ఆలయాల నిర్మాణానికి టీటీడీ కృషి: చైర్మన్ బీఆర్ నాయుడు

టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా శ్రీవారి ఆలయాలను నిర్మించాలనే సంకల్పంతో టీటీడీ ముందుకు సాగుతోందని తెలిపారు. హిందూ ధర్మం సనాతన సంప్రదాయాల పరిరక్షణకు ఆలయాలు దోహదపడతాయని పేర్కొన్నారు. ఆలయ నిర్మాణంలో స్థానిక భక్తుల భాగస్వామ్యం, విరాళాల ప్రాధాన్యాన్ని వివరించారు.

### సనాతన ధర్మ పరిరక్షణకు ఆలయాలు కీలకం: మంత్రి తుమ్మల

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మంలో శ్రీవారి ఆలయ నిర్మాణానికి సహకరించిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. తన ఆహ్వానం మేరకు కార్యక్రమానికి విచ్చేసిన చిన్నజీయర్ స్వామివారికి సహకరించిన టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడికి ధన్యవాదాలు తెలియజేశారు. దేవదేవుడి ఆశీస్సులతో నిర్మితమయ్యే ఈ ఆలయం ఖమ్మం నగరానికి ఆధ్యాత్మిక శోభను తీసుకురావాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో టీటీడీ జేఈవో డా. ఎ. శరత్ ఆలయ డిప్యూటీ ఈవో శివప్రసాద్ ఎస్ఈ ఇన్‌ఛార్జ్ ఎస్. ప్రసాద్ డీఈ సురేంద్ర నాథ్ రెడ్డి సూపరింటెండెంట్ మల్లికార్జున అర్చకులు పలువురు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల పక్షాన జర్నలిజం

మొదటి పేజీ తరువాయి...



అకాడమీ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా, నాగార్జున సాగర్ పరిధిలోని జర్నలిస్టులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు సోషల్ మీడియాపై సోమవారం నాగార్జున సాగర్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఒకరోజు వర్క్ షాప్ కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మీడియా అకాడమీ చైర్మన్ మాట్లాడుతూ జర్నలిజం ప్రజల పక్షాన, ప్రజల మనోభావాలను, ప్రజల ప్రయోజనాలను కాంక్షించేదిగా ఉండాలన్నారు. ప్రజా ప్రయోజనాలను పరిరక్షించే వ్యవస్థ పత్రిక వ్యవస్థని, జర్నలిస్టులు సమాజ సేవకు అంకితం కావాలని, ప్రజలకు సమాచారాన్ని తెలియజేయడం, చైతన్యం చేయడం మీడియా బాధ్యత అని అన్నారు. ప్రజల మనోభావాలను ప్రతిబింబించలేనప్పుడు ప్రజలకు మీడియాపై నమ్మకం పోతుందన్నారు. సమాజంలో శాసన, కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్థల తర్వాత స్థానం జర్నలిజానిదేనని, ఆ స్థానాన్ని జర్నలిస్టులు నిలబెట్టాలని కోరారు.

ఈ సందర్భంగా ఆయన వర్కింగ్ జర్నలిస్టులు, జర్నలిస్టుల చట్టాలు, పత్రికలు, యాజమాన్యం సంబంధాలు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, సోషల్ మీడియా, డిజిటల్ మీడియాల వ్యత్యాసాలు, జర్నలిజం చట్టాలు, మార్గ దర్శక సూత్రాలు, తదితర వివరాలను జర్నలిస్టులకు కూలంకషంగా వివరించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై ఫాక్ట్ చెక్కర్,ఏఐ ట్రైనర్ సత్యప్రియ శిక్షణ ఇవ్వగా, సామాజిక మాధ్యమాలపై ముద్దం నరసింహస్వామి శిక్షణ ఇచ్చారు.రాష్ట్ర మీడియా అకాడమీ కార్యదర్శి ఎస్. వెంకటేశ్వరరావు, నల్గొండ జిల్లా సమాచార శాఖ సహాయ సంచాలకులు యు. వెంకటేశ్వర్లు, జర్నలిస్టుల జిల్లా సంఘం అధ్యక్షులు కృష్ణారెడ్డి, మీడియా అకాడమీ చైర్మన్ ఓఎస్ డి రహమాన్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రాజశేఖర్, మీడియా అకాడమీ పిఆర్‌ఓ శ్రీశైలేశ్వర్ రెడ్డి తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా నాగార్జున సాగర్ నందికొండ, దేవరకొండ, మిర్యాలగూడ తదితర ప్రాంతాలు జర్నలిస్టులు మీడియా అకాడమీ చైర్మన్ ను శాలువాలు, పూలబోకేలతో సన్మానించారు.

# అమ్మవారి దయతో ప్రజలందరికీ అంతా మంచి జరగాలి..!

**ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి**

**పతాంజలి యోగ సెంటర్లో భవాని మాత పూజా మరియు అన్నవితరణరణ కార్యక్రమం..!**

**అన్నవితరణరణ ఏర్పాటు చేసిన మాజీ సర్పంచ్ యారం శేఖర్ రెడ్డి..!**

**హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..!**



**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:** శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని షాద్ నగర్ పట్టణంలోని పతంజలి యోగ సెంటర్లో కొలువుదీరిన భవానీ మాతను ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి దర్శించుకున్నారు. దేవీ నవరాత్రులలో భాగంగా కాకునూరు మాజీ సర్పంచ్ యారం శేఖర్ రెడ్డి ఏర్పాటుచేసిన పూజ మరియు అన్న వితరణ కార్యక్రమానికి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరై



అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి హారతి ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ.. భవానీ మాత అనుగ్రహంతో నియోజకవర్గ ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని,దుర్గామాత ఆశీస్సులు అందరిపై ఉండాలని,ప్రతి ఒక్కరి జీవితాల్లో ఈ నవరాత్రులు కొత్త వెలుగులు నింపాలని ఆయన కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అనిత రఘునాథ్ యాదవ్ మాజీ కౌన్సిలర్లు రేటికల్ నందీశ్వర్, యుగంధర్,చెట్ల నర్సింహులు,పాలమాకుల చెన్నయ్య,కంటెస్టెంట్ కౌన్సిలర్లు నక్కల వెంకటేష్,రాజేందర్ సింగ్ ,లింగం దాన సర్పంచ్ నాగిల వెంకటేష్,మాజీ సర్పంచులు తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి,శేఖర్ పంతులు,శ్రీనివాస్ రెడ్డి,ఉపసర్పంచ్ యారం రాంరెడ్డి, నాయకులు శ్రీకాంత్ గౌడ్,దినేష్ సాగర్, భక్తులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు..

# పేద విద్యార్థుల చదువుకు కాంగ్రెస్ ప్రభుత్వం అండ

**దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి**

**మహబూబ్ నగర్,అక్షిత న్యూస్:** కడుపునిండా భోజనం ఉంటేనే విద్యార్థులు మనసుపెట్టి చదువుతారు" అనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనకు అనుగుణంగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం విద్యార్థుల ఆరోగ్యం, విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అన్నారు.

పేద, బడుగు, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన పిల్లలకు నాణ్యమైన విద్యతో పాటు పోషక విలువలతో కూడిన అల్పాహారం అందించాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం బ్రేక్ఫాస్ట్ పథకాన్ని తీసుకొచ్చిందని తెలిపారు.

విద్యార్థులు కడుపునిండా తిని, ఆరోగ్యంగా



ఉంటూ ఏకాగ్రతతో చదివి జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతం, చేరికలు పెరగడంతో పాటు విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. విద్యార్థులకు మంచి విద్య అందితేనే భవిష్యత్తులో మెరుగైన ఉద్యోగ అవకాశాలు పొంది కుటుంబాల ఆర్థిక పరిస్థితులను మార్చుకోగలరని పేర్కొన్నారు. విద్యార్థుల ఆరోగ్యం -- నాణ్యమైన విద్య -- మెరుగైన ఉద్యోగ అవకాశాలు -- బంగారు భవిష్యత్తు అనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే తెలిపారు.

# చైతన్యపురిలో క్యూ లాంజ్ స్నూకర్ క్లబ్ ప్రారంభం

**కరీంనగర్ అక్షిత బ్యూరో:** కరీంనగర్ చైతన్యపురి కాలనీలోని ఇండియన్ పెట్రోల్ బంక్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన 'ది క్యూ లాంజ్' స్నూకర్ క్లబ్ ప్రారంభోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ మరియు బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, నగర డిప్యూటీ మేయర్, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు ముఖ్య అతిథులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి స్నూకర్ క్లబ్ ను ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు స్వయంగా స్నూకర్ గేమ్ ఆడుతూ కొంత సమయం ఉత్సాహంగా గడిపారు.



నగర ప్రజలకు, ముఖ్యంగా యువతకు రిక్రియేషన్, గేమింగ్, రుచికరమైన ఫుడ్ మరియు బెవరేజెస్ మరియు చక్కటి రిలాక్సేషన్ అందించేందుకు ఈ లాంజ్ వేదికగా నిలుస్తుందని నిర్వాహకులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బోయినపల్లి ప్రవీణ్ రావు, గాజ శివరాం, సోమిడి వేణు, పెద్దపల్లి జితేందర్, నాయకులు కటకం లోకేష్, స్నూకర్ క్లబ్ యాజమాన్యులు, తదితరులు పాల్గొన్నారు.

# కూచిపూడి దేవాలయాల సింహద్వారానికి శంకుస్థాపన

**శెట్టి వారి దైవభూమిలో ఐదు ఆలయాల నిర్మాణం..**

**భక్తులు విరివిగా విరాళాలు అందించాలి**

**ఆలయ నిర్వాహకులు కందికొండ సాయిబాబు**



**కోదాడ అక్షిత ప్రతినిధి:** గ్రామంలోని అంతరగంగా వాగు సమీపంలో శెట్టి వారి వంశస్థులు దేవాలయాల నిర్మాణం కోసం విరాళంగా అందించిన స్థలంలో నిర్మిస్తున్న ఆలయాల ప్రాంగణంలో నూతన సింహద్వార నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. గ్రామ పెద్దలు, భక్తుల సహకారంతో ఆలయాల నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు కందికొండ సాయిబాబు మాట్లాడుతూ లక్షల రూపాయల విలువైన భూమిని దేవాలయాల నిర్మాణానికి విరాళంగా అందించి, ఆధ్యాత్మిక కార్యక్రమానికి పునాదులు వేసిన శెట్టి వారి వంశస్థులకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్థులు, దాతలు, భక్తుల సహకారంతో శెట్టి వారి దైవభూమిలో భక్తాంజనేయ స్వామి, సీతా రామాంజనేయ స్వామి, శబరిగిరి అయ్యప్ప, లక్ష్మీ నరసింహ స్వామి, షిర్డీ సాయి మందిరాల నిర్మాణాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు.

## స్థితిల వ్యవస్థలో ఉన్న వాటర్ ట్యాంక్ తొలగించి నూతన వాటర్ ట్యాంక్ నిర్మించండి

**అప్పయిపల్లి గ్రామ సర్పంచ్ విజయ కృష్ణ**



**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** నాగర్ కర్నూల్ జిల్లా లింగాల మండలం అప్పయిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల వాటర్ ట్యాంక్ నిర్మించి 30సంవత్సరాల పైగా అవుతుంది. గత 4సంవత్సరం నుండి లికేజి అవుతుంది .మెల్లగా లికేజ్ పెద్దగా అయి పెచ్చులు ఊడి కింద 2 సంవత్సరం క్రింద రెండు మేకలు బర్రె దూడ నీళ్లు తాగడానికి వచ్చిన సందర్భంలో పెచ్చులు మీద పడటంతో మరణించడం జరిగింది. అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ దృష్టి కి తీసుకు వెళ్లము, కొత్త ట్యాంక్ జనాభా పెరుగుదల ఉండటంతో ఒక లక్ష సామర్థ్యం గల ట్యాంక్ ప్రభోజల్ పెట్టాను అని ఎమ్మెల్యే చెప్పారు .ట్యాంక్ లో నీళ్లు నింపితే తెల్లారే సరికి లేకేజ్ తో కాలి అవుతుంది .ఎలాగైనా ఇట్టి ట్యాంక్ తొలగించి. నూతన ట్యాంక్ నిర్మాణం చేపట్టాలని గ్రామ సర్పంచ్ విజయ కృష్ణ కోరుతున్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన నడిపి రాములుకు రావుల చంద్రశేఖర్ రెడ్డి ఆర్థిక భరోసా



**వనపర్తి అక్షిత ప్రతినిధి :** వనపర్తి జిల్లా కొత్తకోట మండలం కానాయపల్లి గ్రామానికి చెందిన నడిపి రాములు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ప్రస్తుతం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం స్థానిక నాయకుల ద్వారా మాజీ ఎమ్మెల్యే, మాజీ పార్లమెంట్ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డి దృష్టికి వెళ్లింది. విషయం తెలుసుకున్న వెంటనే స్పందించిన రావుల చంద్రశేఖర్ రెడ్డి రూ. 5,000 ఆర్థిక సహాయాన్ని సర్పంచ్ భర్త సాయిలు ద్వారా నడిపి రాములుకు అందజేశారు. అంతేకాకుండా ఫోన్లో బాధితుడితో మాట్లాడి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ధైర్యంగా ఉండాలని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ పెద్ద కుర్మయ్య, ధనుష్, మురళి, బురాన్, కృష్ణయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# భూముల రీ సర్వేకు ప్రతి మండలానికి 2 బృందాలను ఏర్పాటు చేయాలి

### చీఫ్ కమిషనర్ ల్యాండ్ రెవెన్యూ లోకేష్




**ఆసిఫాబాద్ అక్షిత ప్రతినిధి:** భూముల రీ సర్వేకు ప్రతి మండలం నుండి డిప్యూటీ తహసిల్దార్ గిర్ధావార్/సీనియర్ అసిస్టెంట్ ఆధ్వర్యంలో సర్వేయర్లతో కూడిన 2 బృందాలను ఏర్పాటు చేయాలని చీఫ్ కమిషనర్ ల్యాండ్ రెవెన్యూ సి సి ఎల్ ఎ లోకేష్ అన్నారు. సోమవారం హైదరాబాద్ లోని సి సి ఎల్ ఎ కార్యాలయం నుండి ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు అదనపు కలెక్టర్లు సర్వే ల్యాండ్ రికార్డు అధికారులతో జూన్ మీటింగ్ ద్వారా వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ కమిషనర్ ల్యాండ్ సర్వే మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి మండలం నుండి భూముల రీ సర్వే కొరకు నాయబ్



తహసిల్దార్, గిర్ధావార్/సీనియర్ అసిస్టెంట్ స్థాయిలో 2 బృందాలను ఏర్పాటు చేసి ప్రతి బృందంలో సర్వేయర్, లైసెన్సుడ్ సర్వేయర్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సర్వే చేసే విధానం, యంత్రాల వినియోగంపై నాయ తహసిల్దార్ నుండి జూనియర్ అసిస్టెంట్ వరకు అవగాహన కలిగి ఉండేలా మాస్టర్ ట్రైనర్లతో శిక్షణ ఇవ్వాలని తెలిపారు. సర్వేను డి జి పి ఎస్, రోవర్స్ లలో చేపట్టాలని, 22 ఏ భూములపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. భూభారతిలో సవరణల కొరకు వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని, భూభారతి లోని నూతన విధానం, పోర్టల్ లోని అంశాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. జాతీయ రహదారుల నిర్మాణంలో భూసేకరణ వేగవంతం చేయాలని తెలిపారు.

జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ హర్ష చౌదరి, సర్వే ల్యాండ్ రికార్డ్ ఎ.డి. వినయ్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి మండలం నుండి రీ సర్వే కొరకు 2 బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఇప్పటికే రెవెన్యూ సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో రీ సర్వేకు ఉపయోగించే రోవర్లు 13 ఉన్నాయని, జిల్లాలో భూభారతి దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేసి, 22 ఏ నిషేధిత భూముల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సాగర తీరంలో జర్నలిస్టులకు వర్క్ షాప్



**త్రిపురారం అక్షిత న్యూస్ 12:** నాగార్జునసాగర్ గవర్నమెంట్ జూనియర్ కళాశాల నందు అకాడమీ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా అన్ని మండలాల పత్రిక విలేకరులకు కృత్రిమ మేధా సోషల్ మీడియా,సోషల్ మీడియా చట్టాలు, జరుగుతున్న లోపాల గురించి, జర్నలిస్టులు తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కే శ్రీనివాస్ రెడ్డి చైర్మన్ తెలంగాణ మీడియా అకాడమీ, ఏఐ ట్రైనర్ సత్యప్రియ, సీనియర్ జర్నలిస్టు ముద్దం నరసింహస్వామి అన్ని మండలాల పత్రిక విలేకరులు పాల్గొన్నారు.

## దుర్గామాత ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించాలి

### నిబంధనలు పాటిస్తూ పోలీస్ శాఖకు సహకరించాలి

### ఏసీపీ లక్ష్మీనారాయణ

### షాద్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో సీఐ సీతారాం ఆధ్వర్యంలో శాంతి కమిటీ సమావేశం



**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:** దుర్గామాత ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలోనిర్వహించాలని షాద్‌నగర్ ఏసీపీ లక్ష్మీనారాయణ సూచించారు. ఉత్సవాల సందర్భంగా ప్రభుత్వ నిబంధనలు, పోలీస్ శాఖ మార్గదర్శకాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని ఆయన తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు షాద్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో సీఐ సీతారాం ఆధ్వర్యంలో దుర్గామాత విగ్రహాల ప్రతిష్ఠాపన చేపట్టనున్న ఉత్సవ కమిటీ నిర్వాహకులతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఏసీపీ లక్ష్మీనారాయణ, సీఐ సీతారాం,హాజరై సుమారు 40 మంది ఉత్సవ కమిటీ నిర్వాహకులు, సభ్యులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో అధికారులు ఉత్సవ కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు..

## భగత్ నగర్ లో దుర్గామాత మండపాల దర్శనం, అమ్మవారికి ప్రత్యేక పూజలు



**కరీంనగర్ అక్షిత బ్యూరో :** శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం కరీంనగర్ లోని భగత్ నగర్ లో ప్రతిష్టించిన పలు దుర్గామాత మండపాలను బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నగర డిప్యూటీ మేయర్, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భగత్ నగర్ లోని క్యాంపు కార్యాలయం వద్ద భగత్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్, చైతన్య యూత్ క్లబ్ మరియు ఆదర్శ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాలను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండప నిర్వాహకులు, కాలనీవాసులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయమే లక్ష్యంగా పనిచేయాలి

### మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్



**నడిగూడెం, అక్షిత న్యూస్:** రాబోయే వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పట్టభద్రుల ఓటరు నమోదు ప్రాధాన్యతను వివరించేందుకు కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ నడిగూడెం మండలం తెల్లబల్లి గ్రామంలో మండల నాయకులతో కలిసి ఓటరు నమోదు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా మండల నాయకులకు దిశానిర్దేశం చేస్తూ అర్హులైన ప్రతి పట్టభద్రుడిని గుర్తించి ఓటరుగా నమోదు చేయించే బాధ్యతను నాయకులందరూ సమన్వయంతో చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ అభ్యర్థి విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు కంకణబద్ధులై పనిచేయాలని కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టభద్రుల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. ఓటర్ల నమోదు, పర్యవేక్షణ కోసం ప్రతి గ్రామంలో సమన్వయకర్తలను నియమించినట్లు తెలిపారు. గ్రామాలు, మండలాల వారీగా ప్రైవేట్ ఉపాధ్యాయులు, అధ్యాపకులు, వైద్యులు, న్యాయవాదులు, బ్యాంకు ఉద్యోగులతో పాటు డిగ్రీ పూర్తి చేసి మూడేళ్లు నిండిన అర్హులైన పట్టభద్రులను కలిసి ఓటరుగా నమోదు చేయించాలని సూచించారు. గతంలో ఓటు నమోదు చేసుకున్నవారు సైతం తాజా ఓటరు జాబితా కోసం నిబంధనల ప్రకారం మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరాన్ని వారికి వివరించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు, నిరుద్యోగులు, యువత, ఉద్యోగుల సమస్యలపై ప్రజల్లో చర్చ జరగాలని బొల్లం మల్లయ్య యాదవ్అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గతంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని, ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాలను ఆధారాలతో ఎండగట్టాలని పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో సాధించే విజయం రాబోయే సాధారణ ఎన్నికలకు పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతుందని పేర్కొన్నారు. ప్రతి నాయకుడు, కార్యకర్తకు బాధ్యత గా సమష్టిగా పనిచేస్తే బీఆర్ఎస్ విజయానికి బలమైన పునాది వేయవచ్చని అన్నారు. పార్టీ శ్రేణులంతా సమన్వయంతో పనిచేస్తూ అర్హులైన ప్రతి పట్టభద్రుడి ఓటు నమోదు పూర్తయ్యేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## గ్రంథాలయంలో అభ్యర్థుల కొరకు సదుపాయాల కల్పన

### జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య



**అక్షిత బ్యూరో, మంచిర్యాల :** విద్యార్థులు, పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న అభ్యర్థుల కొరకు గ్రంథాలయంలో సదుపాయాలు కల్పించడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కేంద్ర గ్రంథాలయాన్ని సందర్శించి, విద్యార్థులు, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులతో మాట్లాడి, గ్రంథాలయంలో వారికి కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించి, అందుతున్న సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రంథాలయంలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలను గుర్తించి, మెరుగైన వసతులు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. గ్రంథాలయంలోని మరుగుదొడ్లకు నీటి సౌకర్యం కల్పించాలని, విద్యార్థులు, పోటీ పరీక్షల అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని, గుర్తించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు. నూతనంగా కొనుగోలు చేసిన పోటీ పరీక్షల పుస్తకాలను పరిశీలించి, వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు అవసరమైన పుస్తకాలు, అధ్యయన సామగ్రి అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుని ప్రణాళికాబద్ధంగా చదవాలని, నిరంతరం సాధన చేస్తూ పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని, కష్టపడి చదివి, మంచి ఫలితాలు సాధించి, తమ లక్ష్యాలను చేరుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌నీనో... సాకుతో
# ధరల మోత!

**కరువు భయంతో**
**నిత్యావసరాల ధరలకు రెక్కలు**

**పేదలపై పెరుగుతున్న భారం**

**నిల్వలపై తనిఖీలు చేపట్టి ధరలు నియంత్రించాలని ప్రజల విజ్ఞప్తి**



**మహబూబ్నగర్,అక్షిత,ప్రతినిధి:** కరువు పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందనే ప్రచారం నేపథ్యంలో, ఉమ్మడి మహబూబ్నగర్, జిల్లాలలో, మార్కెట్‌లో నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పెరిగిన ఖర్చులతో ఇబ్బందులు పడుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలపై ధరల పెరుగుదల మరింత భారంగా మారుతోంది.

సన్న బియ్యం 24 కిలోల ప్యాకెట్ సుమారు రూ. 1,800 వరకు, అంటే ఒక క్వింటాల్కు సుమారు 7000 రూపాయలు విక్రయిస్తున్న పరిస్థితులు కనిపిస్తున్నాయని వినియోగదారులు చెబుతున్నారు. బియ్యం, పప్పులు, నూనెలు తదితర నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతుండటంతో రోజువారీ కుటుంబ అవసరాలను తీర్చుకోవడం కష్టంగా మారిందని వారు వాపోతున్నారు.

కరువు వస్తుందనే అంచనాలతో కొందరు వ్యాపారులు ముందస్తుగా సరుకులను అధికంగా నిల్వ చేసుకుంటే, మార్కెట్‌లో కృత్రిమ కొరత ఏర్పడి ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గోదాములు, దుకాణాల్లో ఉన్న నిత్యావసర సరుకుల నిల్వలపై సంబంధిత అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని కోరుతున్నారు.

ప్రజలపై అనవసరమైన ధరల భారం పడకుండా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని, అధిక ధరలకు విక్రయాలు జరుగుతున్నాయా లేదా అనే అంశంపై విజిలెన్స్, పౌర సరఫరాల అధికారులు తనిఖీలు చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా సరుకులను నిల్వ ఉంచడం, అధిక ధరలకు విక్రయించడం వంటి చర్యలు గుర్తిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. గద్వాల పట్టణంలోని అనేక ప్రాంతాలలో రిటైల్ గా బియ్యం జొన్నలు రాగులు గోధుమలు తదితర నిత్యావసర వస్తువులను అధిక రేట్లకు విక్రయించే షాపులపై అధికారులు దాడులు చేస్తే సామాన్యుడికి తక్కువ రేట్లకు లభిస్తాయని పలువురు కోరుతున్నారు.

"ఏది కొనాలన్నా ధరలు పెరిగిపోతే పేద కుటుంబాలు ఎలా బతకాలి? ప్రభుత్వం స్పందించి నిత్యావసర సరుకుల ధరలను నియంత్రించి, పేదలకు ఉపశమనం కల్పించాలి" అని ప్రజలు కోరుతున్నారు.

## పీడిత ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడిన బీఆర్ భగవాన్ దాస్

**ఘనంగా బిఆర్ భగవాన్ దాస్**
**23వ వర్ధంతి వేడుకలు**

**మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్**



**కాజిపేట్, అక్షిత ప్రతినిధి :** పీడిత ప్రజల సంక్షేమం, వారి హక్కుల సాధన కోసం బీఆర్ భగవాన్ దాస్ నిరంతరం పోరాటం చేశారని మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. ఆయన ఆశయాలు, పోరాట స్ఫూర్తితోనే తాము అనేక ఉద్యమాలు నిర్వహించామని పేర్కొన్నారు.

హనుమకొండలో బీఆర్ భగవాన్ దాస్ 23వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. భగవాన్ దాస్ ప్రజల సంక్షేమం కోసం చేసిన సేవలను, హక్కుల సాధన కోసం సాగించిన పోరాటాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.

పీడిత, బడుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని నాయకులు పేర్కొన్నారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ ప్రజల హక్కుల పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొని బీఆర్ భగవాన్ దాస్‌కు ఘనంగా నివాళులర్పించారు.

## వల్లాపురం దూదేకుల సంఘం అధ్యక్షుడిగా షేక్ సైదా హుస్సేన్ ఎన్నిక



**నడిగూడెం, అక్షిత న్యూస్:** నూర్ భాషా దూదేకుల ముస్లిం మైనార్టీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం వల్లాపురం గ్రామ దూదేకుల సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వల్లాపురం గ్రామ దూదేకుల సంఘం అధ్యక్షులుగా షేక్ సైదా హుస్సేన్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ.. దూదేకుల ముస్లిం మైనార్టీల సంక్షేమానికి హక్కుల సాధనకు నూతన కమిటీ నిరంతరం కృషి చేయాలని ఆకాంక్షించారు. తనపై నమ్మకంతో అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు షేక్ సైదా హుస్సేన్ సంఘం నాయకులకు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. దూదేకుల సంఘం బలోపేతానికి గ్రామంలోని ముస్లిం మైనార్టీల సమస్యల పరిష్కారానికి తమ వంతు శాయశక్తులా కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ ఖాసిం, ఉపాధ్యక్షులు అదం షరీఫ్, మరియు షేక్ జాన్ పాషా, షేక్ జానీ, ప్రధాన కార్యదర్శి షేక్ సొందు పాషా, ఆర్గనైజింగ్ సెక్రటరీలు షేక్ రహీం, షేక్ సైదులు, షేక్ సయ్యద్ మీరా, కోశాధికారులు షేక్ గాలిబ్, సహాయ సహాయ కార్యదర్శులు షేక్ పాషా, షేక్ సయ్యద్ మీరా, షేక్ మదర్ సాహెబ్ మరియు నూర్ భాషా దూదేకుల ముస్లిం మైనార్టీ సంఘం మండల, గ్రామ ముఖ్య అధికారులు సభ్యులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓటు హక్కును కాపాడాలి
# సిఇసి జ్ఞానేశ్వర్ రాజీనామా చేయాలి

**సిరిసిల్లలో కేకే మహేందర్ రెడ్డి**
**ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ**

**ఢిల్లీలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టిన మార్చ్కు మద్దతుగా నిరసన ప్రదర్శన**



**రాజన్న సిరిసిల్ల అక్షిత బ్యూరో:** దేశంలో ప్రజాస్వామ్యాన్ని, సామాన్యుల ఓటు హక్కును పరిరక్షించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం సిరిసిల్ల పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కేకే మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రజాస్వామ్య పరిరక్షణకు నినాదాలు చేశారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ దేశంలోని ప్రతి పౌరుడికి కులం, మతం, ప్రాంతం, వర్గం అనే తేడా లేకుండా ఓటు హక్కును కల్పించారని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో సామాన్యుడికి లభించిన ఈ విలువైన హక్కును కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అయితే, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తన రాజకీయ ప్రయోజనాల కోసం ఓటర్ల హక్కులను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తోందని వారు ఆరోపించారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌కు విజ్ఞాపన పత్రం సమర్పించినట్లు నాయకులు తెలిపారు. రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను పరిరక్షించాలని, ఓటరు జాబితాలో అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఉండేలా




చర్యలు తీసుకోవాలని కోరినట్లు పేర్కొన్నారు.

**'ఓటు చోరీకి వ్యతిరేకంగా దేశాన్ని కాపాడండి'**

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నాయకత్వంలో 'దేశాన్ని కాపాడండి.. ఓటు చోరీని గుర్తించండి' అనే నినాదంతో దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్య పరిరక్షణ కార్యక్రమాలు చేపడుతున్నట్లు నాయకులు తెలిపారు. యువత కూడా దేశ భవిష్యత్తుపై ఆందోళన వ్యక్తం చేస్తూ, తమ భవిష్యత్తును తామే నిర్మించుకోవాలనే సంకల్పంతో ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి, రాజ్యాంగ విలువల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. ఓటు హక్కును కాపాడుకోవడం కేవలం రాజకీయ పార్టీల బాధ్యత మాత్రమే కాదని, అది దేశంలోని ప్రతి పౌరుడి బాధ్యత అని స్పష్టం చేశారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY



## లక్ష్మాపురం గ్రామంలో ఘనంగా దుర్గామాత పూజలు..

### దాత గుమ్మి సరళ-రామ్‌రెడ్డికి సన్మానం



రామన్నపేట అక్షిత ప్రతినిధి: గ్రామంలోని బస్టాండ్ ఆవరణలో శ్రీ హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గామాతకు సహకార దాతగా వ్యవహరించిన శ్రీమతి గుమ్మి సరళ-రామ్‌రెడ్డి ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. దుర్గామాతకు తొమ్మిది రోజుల పాటు చీరలు సమర్పించేందుకు సహకరించిన గుమ్మి సరళ-రామ్‌రెడ్డిని శ్రీహనుమాన్ యూత్ కమిటీ సభ్యులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ప్రతి సంవత్సరం అమ్మవారి ఉత్సవాలకు తన వంతు సహకారం అందిస్తూ భక్తిని చాటుకుంటున్న ఆమెకు యూత్ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుర్గామాత ఆశీస్సులతో లక్ష్మాపురం గ్రామం సుభిక్షంగా, సస్యశ్యామలంగా ఉండాలని భక్తులు ఆకాంక్షించారు.

## ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

### అదనపు కలెక్టర్లు బి చెన్నయ్య, దేవ సహాయం



నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి: ప్రజా వాణిలో వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు బి చెన్నయ్య, దేవ సహాయం లు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి లో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలపై అదనపు కలెక్టర్లు, ఇతర అధికారులకు వినతి పత్రం అందజేసి పరిష్కరించాలని కోరారు. ఈ ప్రజావాణిలో 46 ఫిర్యాదులు వచ్చాయి. వాటిని సంబంధిత జిల్లా అధికారులకు అందించి సకాలంలో పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పాండు, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ , వివిధ విభాగాల సూపరింటెండెంట్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాంపూర్ గ్రామంలో ఉపాధి హామీపై గ్రామసభ

### గ్రామ సర్పంచ్ అతినారపు శివకుమార్




నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి: లింగాల మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో ఉపాధి హామీ పథకంపై గ్రామ సర్పంచ్ అతినారపు శివకుమార్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. 2025 ఏప్రిల్ నుండి 2026 మార్చి వరకు జరిగిన పనులపై గ్రామంలో సామాజిక బృందం నిర్వహించారు. అనంతరం గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గుద్దటి కృష్ణయ్య, పంచాయతీ కార్యదర్శి పాండు నాయక్. గ్రామ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని

# నిలదీసిన బీఆర్ఎస్ నేతలు!

### ఎరువుల కొరత, విద్యుత్ కోతలతో రైతులకు ఇబ్బందులు..

### ఎండుతున్న పంటలకు పరిహారం చెల్లించాలి

### బిఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

### కొందుర్గులో బీఆర్ఎస్ మీడియా సమావేశం..

### రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు



షాద్ నగర్, అక్షిత ప్రతినిధి: రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, ఎండిపోతున్న పంటలు, విద్యుత్ కోతలు, ఎరువుల కొరత తదితర అంశాలపై బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. సోమవారం రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండల కేంద్రంలోని జి.ఎం. పటేల్ మినీ గార్డెన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావం, వర్షాల కొరత, విద్యుత్ కోతల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. పంటలు ఎండిపోతున్నా రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం తగిన ఉపశమన చర్యలు చేపట్టడం లేదని విమర్శించారు. తెలంగాణ నదీ జలాలను ఆంధ్రప్రదేశ్‌కు తరలించుకుపోతున్నారని ఆరోపిస్తూ, రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటంలో ముఖ్యమంత్రి తగిన చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. షాద్‌నగర్ ఎమ్మెల్యే తెలంగాణ ఉద్యమకారుల పట్ల, తెలంగాణ జాతిపితగా తాము భావించే కేసీఆర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. హైదరాబాద్‌లో ఎమ్మెల్యేపై ఫిర్యాదు చేసినప్పటికీ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని, మరోవైపు బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి మన్నె క్రిశాంక్‌ను అరెస్టు చేసి, దుస్తులు విప్పించి జైలుకు పంపించారని విమర్శించారు. ఈ వ్యవహారంలో పోలీసుల వ్యవహారశైలిపై ఆయన ప్రశ్నలు లేవనెత్తారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల సమస్యలు పెరిగాయని, ప్రజలు ప్రభుత్వ పనితీరును గమనిస్తున్నారని అన్నారు. రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని బీఆర్ఎస్ సభ్యత్వ నమోదును చురుగ్గా చేపట్టాలని, పార్టీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

**ఎండిన పంటలను పరిశీలించి రైతులకు పరిహారం అందించాలి**

మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎరువుల కొరత, విద్యుత్ కోతలు, ఎల్‌నినో ప్రభావం వంటి సమస్యలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రైతుబంధు పథకం అమలుపైనా విమర్శలు చేశారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో రైతుల పొలాలను సందర్శించి, ఎండిపోయిన పంటలను పరిశీలించి, నష్ట వివరాలతో నివేదికలు రూపొందించాలని కోరారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ద్వారా తగిన పరిహారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మూడేళ్ల పూర్తవుతున్నా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమైందని అంజయ్య యాదవ్ విమర్శించారు. ప్రభుత్వం మిగిలిన కాలంలోనైనా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సూచించారు. రైతుల సమస్యలను పరిష్కరించడంతో పాటు వ్యవసాయ రంగానికి అవసరమైన సహకారం అందించాలని కోరారు.

ఈ సమావేశంలో కొందుర్గు సర్పంచ్ చౌదపురం ప్రభాకర్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మన్నె కవిత నారాయణ యాదవ్, బీఆర్ఎస్ మండల, మున్సిపల్ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, హఫీజ్, నటరాజన్, లక్ష్మణ్ నాయక్, మాజీ జడ్పీటీసీ బంగారు రాములు, మాజీ ఎంపీపీ తనయుడు పోతురాజు గోపాల్, సర్పంచులు మోహనచారి, సోని శేఖర్, నాయకులు కొండి యాదయ్య, వెంకటేష్, సత్య ప్రమోద్ పంతులు, దానగల్ల రాములు, ఆకుల మానయ్య, రెడ్డి నర్సింలు, దర్గా రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు. పలువురు సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ కార్యకర్తలు హాజరయ్యారు.

## భూభారతి రీ సర్వేతో

# భూ సమస్యలకు పరిష్కారం....!

### రీ సర్వేకు దేగాం గ్రామం ఎంపిక....!

### రైతులు సద్వినియోగం చేసుకోవాలి...

### సర్వే సిబ్బందికి గ్రామస్తులు సహకరించాలి: అధికారులు, సర్పంచ్...

ఆర్మూర్, అక్షిత బ్యూరో: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన భూభారతి భూముల పునఃసర్వే కార్యక్రమం ద్వారా రైతుల భూ సమస్యలకు పరిష్కారం లభించే అవకాశం ఉందని అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ (ఏడీ) తెలిపారు. నిజామాబాద్ జిల్లాలో ఎంపిక చేసిన 70 గ్రామాల్లో భాగంగా ఆర్మూర్ మండల పరిధిలోని దేగాం గ్రామాన్ని ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంపై గ్రామస్తులకు అవగాహన కల్పించేందుకు గ్రామ సర్పంచ్ అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఏడీ మాట్లాడుతూ.. భూభారతి భూముల పునఃసర్వే కార్యక్రమం రెవెన్యూ సంబంధిత సమస్యలు, భూ వివాదాల పరిష్కారానికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. భూములకు




సంబంధించిన సమస్యలను పరిష్కరించుకునేందుకు ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని రైతులు, గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పునఃసర్వే ప్రక్రియ సజావుగా సాగేందుకు గ్రామస్తులు సర్వే సిబ్బందికి అవసరమైన సహకారం అందించాలని కోరారు.

**గ్రామస్తులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి: సర్పంచ్**

ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఇట్టడి లింగారెడ్డి మాట్లాడుతూ.. భూభారతి భూముల పునఃసర్వే కార్యక్రమానికి ఆర్మూర్ మండలంలో దేగాం గ్రామాన్ని ఎంపిక చేయడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలోని రైతులకు, భూముల యజమానులకు ప్రయోజనం చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామస్తులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, సర్వే ప్రక్రియ విజయవంతంగా పూర్తయ్యేందుకు గ్రామ పెద్దలు, ప్రజలు సర్వే సిబ్బందికి సంపూర్ణ సహకారం అందించాలని కోరారు.

ఈ అవగాహన సదస్సులో అసిస్టెంట్ డైరెక్టర్‌తో పాటు పలువురు డీఐలు, ఆలూర్ మండల తహసీల్దార్ (ఎంఆర్ఓ), రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ (ఆర్ఐ), ఇతర సిబ్బంది, గ్రామ ఉపసర్పంచ్ ధర్మపురి, గ్రామపంచాయతీ కార్యదర్శి, గ్రామాభివృద్ధి కమిటీ (వీడీసీ) సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలోనే భూ రిజిస్ట్రేషన్లు...!

ఫిర్యాదుల వేదిక రిజిస్ట్రేషన్లకు అడ్డా!!

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో భూ రిజిస్ట్రేషన్లు ఎలా?

తహసిల్దార్ తీరుపై ప్రశ్నలు.. బాధ్యత ఎవరిది?






**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి:** ప్రజల సమస్యలను విని, వాటిని పరిష్కరించేందుకు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమమే ఇప్పుడు పలు ప్రశ్నలకు వేదికగా మారింది.పటాన్‌చెరు మండల ప్రజావాణి కార్యక్రమం కొనసాగుతున్న సమయంలో అదే హాలులో భూ రిజిస్ట్రేషన్లు జరిగినట్లు వెలుగులోకి వచ్చిన వివరాలు చర్చనీయాంశంగా మారాయి. ప్రజల ఫిర్యాదులు స్వీకరించి పరిష్కార మార్గాలు చూపాల్సిన సమయంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఏమొచ్చిందన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

**ప్రజావాణి హాలులోనే రెండు రిజిస్ట్రేషన్లు?**

అందుబాటులో ఉన్న ఫోటోలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించే హాలులో తహసిల్దార్ కూర్చుని ఉండగా, పక్కనే కంప్యూటర్ ఆపరేటర్ ఉన్నట్లు కనిపిస్తోంది. ఈ వ్యవహారంపై వివరాలు తెలుసుకునేందుకు సంబంధిత అధికారులను సంప్రదించగా, భూభారతి ఆపరేటర్ ప్రజావాణి కార్యక్రమం జరుగుతున్న సమయంలోనే హాలులో రెండు రిజిస్ట్రేషన్లు చేసినట్లు తెలిపారు.ప్రజావాణి కార్యక్రమ నిర్వహణకు సంబంధించిన విధివిధానాలు, రిజిస్ట్రేషన్ ప్రక్రియకు అనుమతులు, సంబంధిత అధికారుల బాధ్యతలపై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది.

**'నాకు తెలియదు' అన్న నోడల్ అధికారి!**

ఈ విషయంపై ప్రజావాణి నోడల్ అధికారిగా వ్యవహరిస్తున్న ఎంపీడీవో యాదగిరిని ప్రశ్నించగా, తహసిల్దార్ ప్రజావాణిలో ఏమి చేశారో తనకు తెలియదని తెలిపారు.మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహణ, వివిధ శాఖల సమన్వయం, కార్యక్రమంలో జరిగే కార్యకలాపాల పర్యవేక్షణ వంటి అంశాలపై అధికారుల మధ్య స్పష్టమైన సమన్వయం ఉందా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

ఒకవైపు ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే అధికారిక కార్యక్రమం.. మరోవైపు అదే సమయంలో భూ రిజిస్ట్రేషన్లు జరిగినట్లు ఆపరేటర్ తెలిపిన వివరాలు.. ఈ రెండింటిపై సంబంధిత అధికారులు సమగ్ర వివరణ ఇవ్వాల్సిన అవసరం ఉంది.

**ప్రజల సమస్యలకా? రిజిస్ట్రేషన్లకా ప్రాధాన్యం?**

ప్రజావాణి కార్యక్రమం ప్రజలకు అందుబాటులో ఉండే ఫిర్యాదుల పరిష్కార వేదిక. అలాంటి కార్యక్రమం జరుగుతున్న సమయంలో ఇతర అధికారిక కార్యకలాపాలు నిర్వహించడంపై



అభ్యంతరాలు ఉంటే, వాటిని నిబంధనల ఆధారంగా పరిశీలించాలి.రిజిస్ట్రేషన్లు నిర్వహించేందుకు అనుమతి ఉందా? ప్రజావాణి హాలులోనే ఆ ప్రక్రియ చేపట్టాల్సిన అవసరం ఏమిటి? సంబంధిత రిజిస్ట్రేషన్ రికార్డులు, సమయ వివరాలు ఏమి చెబుతున్నాయి? అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది.

**ఉన్నతాధికారులు విచారణ జరిపించాలి**

ఈ వ్యవహారంపై జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, ప్రజావాణి నిర్వహణ సమయంలో రిజిస్ట్రేషన్లు జరిగాయా? జరిగితే ఏ నిబంధనల ప్రకారం నిర్వహించారు? వాటికి సంబంధించిన రికార్డులు, బయోమెట్రిక్ వివరాలు, సమయ నమోదు వివరాలు ఏమిటి? అనే అంశాలను పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు.ప్రజావాణి నిర్వహణలో పారదర్శకత, అధికారుల బాధ్యత, ప్రజల ఫిర్యాదులకు ప్రాధాన్యం వంటి అంశాలపై స్పష్టమైన విధానం ఉండాలి. ఈ ఘటనపై సంబంధిత అధికారులు అధికారిక వివరణ ఇస్తేనే పూర్తి వాస్తవాలు వెలుగులోకి వస్తాయి.ప్రజావాణి ప్రజల సమస్యల పరిష్కారానికేనా? అదే సమయంలో ఇతర కార్యకలాపాలకు కూడా వేదికగా మారుతోందా? అన్న ప్రశ్నలకు అధికారుల సమాధానమే కీలకం.

## వెన్నచర్లలో మహిళా భవన నిర్మాణానికి శ్రీకారం భూమిపూజ చేసిన మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్



**కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి:** పెద్దకొత్తపల్లి, అక్టోబర్ 12: పెద్దకొత్తపల్లి మండలం వెన్నచర్ల గ్రామంలో మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు చొరవతో మహిళా సమాఖ్య భవన నిర్మాణం కోసం రూ.10 లక్షల నిధులు మంజూరయ్యాయి. గ్రామ కార్యదర్శి జి. సుబ్రహ్మణ్యం, పంచాయతీరాజ్ ఏఈ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన భూమిపూజ కార్యక్రమంలో పెద్దకొత్తపల్లి మండల మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి, కొబ్బరికాయ కొట్టి పునాది తీసి నిర్మాణ పనులను ప్రారంభించారు. గ్రామీణ మహిళలకు ఈ భవనం ఎంతగానో ఉపయోగపడుతుందని, మహిళలు సమావేశాలు నిర్వహించు కోవడంతో పాటు సంఘటితంగా తమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లేందుకు దోహదపడుతుందని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ బైరాముడు, మాజీ ఎంపీటీసీ డి. రవికుమార్, వార్డు సభ్యులు దేవరపాగ మంజుల, దేవరాజ్, ఒర్సు నాగమ్మ, చిన్న సుల్తాన్, వంగ లింగస్వామి గౌడ్, కాటమని సత్యనారాయణ గౌడ్, ఎం. బాలస్వామి, ఒర్సు పెద్ద సుల్తాన్, ఎండీ కరీం, జి. ఎల్లయ్య, డి. రామ్ చంద్రయ్య, ఎం. సాయి, ఎం. గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్న బీసీ రాజ్యాధికార పాదయాత్రకు సంపూర్ణ మద్దతు తెలుపుదాం

**బీసీ పొలిటికల్ జెసి నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి**



**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో బీసీ రాజ్యాధికార పాదయాత్ర ఉంటుందని సోమవారం రోజున బీసీ నాయకుల సమావేశంలో బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు ధన్నోజు అరవింద్ చారి పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ బీసీల హక్కుల కోసం, సమానత్వం కోసం, రాజ్యాధికారం కోసం తీన్మార్ మల్లన్న బీసీ రాజ్యాధికార పాదయాత్ర బిజినపల్లి మండలం నుండి నాగర్ కర్నూల్ వరకు ఈ నెల 15 గురువారం రోజున ఉంటుందని అన్నారు. దీనికిగాను అన్ని కుల సంఘాలు, కార్మికులు, కర్షకులు, ఉద్యోగస్తులు మరియు పార్టీలకతీతంగా వివిధ రాజకీయ పార్టీలలో ఉన్నటువంటి బీసీ నాయకులు తదితర అన్ని శాఖల వారు పెద్ద ఎత్తున జిల్లా వ్యాప్తంగా బీసీ లందరూ ఏకమై ఏకతాటి పైకి వచ్చి తీన్మార్ మల్లన్నకు మద్దతుగా బీసీల ఐక్యతను చాటుతూ పాదయాత్ర కొనసాగించాలని బిసి పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి అందరికీ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌడుగు రాజు, బాబు, శివ, జితేందర్, కృష్ణ, వెంకటేష్, హరి బీసీ నాయకులు పాల్గొన్నారు.

## అర్హులైన గిరిజన కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందించాలి



**భద్రాచలం, అక్షిత న్యూస్ :** ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం ఆశతో అర్జీలు సమర్పించే గిరిజనులకు సకాలంలో న్యాయం జరగాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అధికారులను ఆదేశించారు. అర్హత ఉన్న ప్రతి గిరిజన కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలాగా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. గిరిజన దర్బార్‌కు వచ్చిన అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.

సోమవారం భద్రాచలంలోని ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్‌లో వివిధ ఆదివాసీ గ్రామాల నుంచి వచ్చిన గిరిజనుల నుంచి అధికారులు వినతులు స్వీకరించారు. సహాయ ప్రాజెక్టు అధికారి (జనరల్) డేవిడ్‌రాజు, ఎస్‌డీసీ ఆనంద్‌కుమార్, ఆర్‌సీవో అరుణకుమారి, ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ మధుకర్ తదితరులతో కలిసి అర్జీలను పరిశీలించి సంబంధిత అధికారులకు పంపించారు.

**భూ సమస్యల నుంచి ఉపాధి వరకు....**

గిరిజనులు తమ సమస్యల పరిష్కారం కోసం వివిధ అంశాలపై వినతులు సమర్పించారు. పోడు భూముల పట్టాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం, పట్టాల్లో పేర్ల మార్పులు, భూ వివాదాల పరిష్కారం, చేపల సొసైటీల ఏర్పాటు వంటి అంశాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధిని మెరుగుపరుచుకునేందుకు శిక్షణ కల్పించాలని కోరారు.

వ్యవసాయ అవసరాల కోసం విద్యుత్ కనెక్షన్లు, బోర్లు, మోటార్లు మంజూరు చేయాలని, గిరిజన గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించాలని పలువురు అర్జీలు పెట్టుకున్నారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం, సోలార్ విద్యుత్ పథకం ద్వారా బోరుబావులకు విద్యుత్ సౌకర్యం, ఉన్నత విద్య అభ్యసించేందుకు ఆర్థిక సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు.

**అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి**

గిరిజన దర్బార్‌లో అందిన వినతులన్నింటినీ ఆన్‌లైన్‌లో నమోదు చేసి, అర్హతలను పరిశీలించిన అనంతరం, ప్రభుత్వ నిబంధనల ప్రకారం పథకాల ప్రయోజనాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని పీఓ రాహుల్ తెలిపారు. అర్హులైన వారికి విడతల వారీగా సంక్షేమ పథకాలు అందేలా సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించా లనిఆయన సూచించారు.

ఈ కార్యక్రమంలో పీవీటీజీ అధికారి గన్యా, జేడీఎం హరికృష్ణ, హౌసింగ్ ఏఈ హేమంత్, మేనేజర్ ఆదినారాయణ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సౌజన్య, సిబ్బంది నాగేశ్వరరావు, నరేందర్, హరిత, విజయ్, జోగారావు, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి పీజీ కళాశాల వసతి గృహాలకు
# రూ.15 కోట్ల నిధులు విడుదల

**బాలికల వసతి గృహానికి రూ.7.50 కోట్లు**

**బాలుర వసతి గృహానికి రూ.7.50 కోట్లు**

**ఉన్నత విద్య అభ్యసించే విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యం**

**వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి**

వనపర్తి అక్షిత ప్రతినిధి : వనపర్తి పీజీ కళాశాల వసతి గృహాలకు రూ.15 కోట్ల నిధులు విడుదల చేసిందని, అలాగే బాలికల వసతి గృహానికి రూ.7.50 కోట్లు, బాలుర వసతి గృహానికి రూ.7.50 కోట్లు విడుదల చేయడం పట్ల ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ఎంపీ మల్లు రవికి వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



ఈ నెల 15న వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావుచే శంకుస్థాపన

వనపర్తి ప్రభుత్వ పీజీ కళాశాలకు సంబంధించిన బాలికల, బాలుర వసతి గృహాల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.15 కోట్ల నిధులు మంజూరైనట్లు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది ఉన్నత విద్య అభ్యసించాలనే లక్ష్యంతో గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించడం ఎంతో అవసరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వనపర్తి నియోజకవర్గంలో విద్యారంగ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఈనెల 15న ఈ వసతి గృహాల నిర్మాణానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుచే శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు.

## రైతులు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలు సాగు చేయాలి

**రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారుల సూచన**





రామన్నపేట అక్షిత ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా రైతులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రామన్నపేట గ్రామంలోని రైతు వేదిక ప్రాంగణంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా ఎల్‌నినో ప్రభావంతో వాతావరణంలో చోటుచేసుకునే మార్పులు, రబీ సీజన్‌పై వాటి ప్రభావం, ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా చేపట్టాల్సిన పంటల సాగు విధానాలపై రైతులకు అవగాహన కల్పించారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని తగిన పంటలను ఎంపిక చేసుకోవాలని, వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటిస్తూ సాగు ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. పంటల ఎంపికలో తగిన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా వ్యవసాయంలో నష్టాలను తగ్గించుకోవచ్చని వివరించారు. అలాగే సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు అవసరమైన సూచనలు అందిస్తూ, ప్రభుత్వ పథకాల అమలు తీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో మండల పరిషత్ స్పెషల్ ఆఫీసర్ రాఘవరెడ్డి, మండల తహసీల్దార్ లాల్ బహదూర్, ఎంపీడీవో రాములు, ఎంపీవో రఫీ, ఇరిగేషన్ ఏఈలు రాజేశ్వరి, సుచరిత, ఏపీవో వెంకన్న, ఏపీఎం జానీ, వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈఓలు) ఎం. శ్రీనివాస్, పి. శ్రీనివాస్, కీర్తన, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పంటలు ఎండిపోకుండా రైతులకు కరెంట్ ఇయ్యండి

**పంటలు పండినంక ఎంత సేపు అయినా కరెంట్ కోతలు పెట్టండి**

**మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**

**మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి**





నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి: పంటలు పొట్టకు వచ్చిన సమయం లో కరెంటు కోతలు పెడుతే రైతు ఆవేదన వర్ణన రహితం..నార్లాపూర్ పంపు లను ఆన్ చేసి రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేస్తున్నాం కృష్ణా నదిలో నీళ్లున్నా, ప్రాజెక్టు పంపులు సిద్ధంగా ఉన్నా రైతులకు సాగునీరు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు జాప్యం చేస్తోందని నార్లాపూర్ వద్ద డెలివరీ సిస్టమ్‌తో పాటు నార్లాపూర్, ఎల్లూరు రిజర్వాయర్లను పరిశీలించారు ఇక్కడ పంటలు ఎండిపోతుంటే ఢిల్లీ టూర్లు వెళ్తున్న నాయకులు..రైతులు అంటే అంత చిన్న చూపు ఎందుకని ,కాలం తెచ్చిన కరువు కాదు .. కాంగ్రెస్ తెచ్చిన కరువు నాయకుల నిర్లక్ష్యం వల్ల నిండా నీరు ఉన్న ముందు చూపు లేక ఉమ్మడి పాలమూరు జిల్లా రైతులు గోసపడుతున్నారు. కేసీఆర్ గారు ప్రాజెక్ట్ అన్ని పనులు పూర్తి చేసి పెట్టిన పంపు లు ఆన్ చేసి రైతులకు నీళ్లు ఇవ్వడం చాతకాని దద్దమ్మలు కాంగ్రెస్ నాయకులు.మోటార్లు ఆన్ చేసి రైతులకు సాగునీరు అందించకుంటే బిఆర్ ఎస్ పార్టీ కచ్చితంగా కార్యాచరణ సిద్ధం చేస్తాం.. ఈ సందర్భంగా వారితో పాటు మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు

## ప్రజావాణిలో ఫిర్యాదుదారుల సమస్యలు విన్న ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్



నిర్మల్, అక్షిత ప్రతినిధి : ఫిర్యాదులపై తక్షణ స్పందన.. చట్టపరంగా పరిష్కారం చూపాలని అధికారులకు ఆదేశాలు నిర్మల్ జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులను స్వీకరించి వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.

ప్రజలు తెలిపిన సమస్యలను క్షుణ్ణంగా విన్న ఎస్పీ, సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి ప్రతి ఫిర్యాదుపై వెంటనే స్పందించాలని ఆదేశించారు. ఫిర్యాదులను చట్టపరంగా పరిశీలించి, బాధితులకు సకాలంలో న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజావాణి ద్వారా అందే ప్రతి ఫిర్యాదును బాధ్యతతో స్వీకరించి, దాని పరిష్కారానికి తీసుకున్న చర్యలను ఎప్పటికప్పుడు సమీక్షించాలని అధికారులను ఆదేశించారు. ఫిర్యాదుల పరిష్కారంలో అనవసర జాప్యం లేకుండా, బాధితులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ వారికి పూర్తి స్థాయిలో సహకరించాలని సూచించారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా పోలీసు శాఖ దృష్టికి తీసుకువచ్చేలా ప్రజావాణి కార్యక్రమం ఉపయోగపడుతుందని ఎస్పీ తెలిపారు. ప్రజలకు పోలీసు సేవలను మరింత చేరువ చేయడంతో పాటు, పారదర్శకంగా, బాధ్యతాయుతంగా సేవలందిస్తూ పోలీసు శాఖపై ప్రజల్లో నమ్మకాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యమని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ పేర్కొన్నారు.

## రెండు వార్డుల్లో నూతన కమిటీ అధ్యక్షుల ఎన్నిక



చేర్యాల అక్షిత ప్రతినిధి: జనగామ నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పిలుపు మేరకు, చేర్యాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దాసరి శ్రీకాంత్ ఆధ్వర్యంలో కొత్త వార్డు కమిటీల ఎన్నిక ప్రక్రియలో భాగంగా సోమవారం 8,11 వార్డులలో, 8వ వార్డు అధ్యక్షునిగా నీలం సునీల్ కుమార్ (సన్నీ), 11వ వార్డు అధ్యక్షునిగా పచ్చిమడ్ల సత్యనారాయణ గౌడ్ ను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిద్దిపేట డీసీసీ ఉపాధ్యక్షుడు పూర్ల ఆగం రెడ్డి, మండల అధ్యక్షులు మంజె మల్లేశం, పిఏ సిఎస్ చైర్మన్ మెరుగు క్రిష్ణ,కొమురవెల్లి దేవస్థానం మాజీ ఛైర్మెన్ ఆడెపు చంద్రయ్య, మాజీ జడ్పీటీసీ కొమ్ము నర్సింగరావు, కౌన్సిలర్ పోతుగంటి ప్రసాద్, మార్కెట్ డైరెక్టర్ పచ్చిమడ్ల వెంకటయ్య, నాయకులు ముస్త్యాల యాదగిరి, అంబాల రాములు, గౌడ కాటం మల్లేశం, కాటం శ్రీనివాస్, శ్రీరామ్ వెంకటేష్, గుస్క శ్రీనివాస్, గుస్క వాసంతి, ఎండి జహీరుద్దీన్, హాజీ పాషా, మరియు రవి, వెంకటేష్, యాదగిరి,భిక్షపతి,చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెంలో టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ఏడో మహాసభలు



భద్రాచలం అక్షిత న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్‌యూటీఎఫ్) రాష్ట్ర ఏడో మహాసభలను విజయవంతంగా నిర్వహించేందుకు సన్నాహాలు ప్రారంభమయ్యాయి. ఈ మహాసభలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంలో డిసెంబర్ 26,27, 28, తేదీల్లో మూడు రోజులపాటు ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా మహాసభల ప్రచార బ్రోచర్‌ను భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు మురళీమోహన్, జిల్లా కార్యదర్శి విజయ్ కుమార్, సీనియర్ నాయకులు పి. లక్ష్మీనారాయణ, రాజా శ్రీనివాస్, పూర్వం జిల్లా కార్యదర్శి అనిల్ కుమార్, భద్రాచలం మండల ప్రధాన కార్యదర్శి పి.ఎస్.వి. ప్రసాద్ బాబు, దుమ్ముగూడెం మండల అధ్యక్షులు ఏ. వెంకట్, భద్రాచలం మండల ఎఫ్‌డబ్ల్యూఎఫ్ కన్వీనర్ సైదులు తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయులను సమీకరించి, మహాసభలను విజయవంతం చేసేందుకు విస్తృత ప్రచారం చేపట్టాలని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. ఉపాధ్యాయుల సమస్యలు, విద్యారంగ అభివృద్ధి, విద్యా వ్యవస్థ బలోపేతం వంటి అంశాలపై మహాసభల్లో చర్చించేందుకు ఈ వేదిక ప్రాధాన్యత సంతరించుకోనుంది. ఈ మహాసభలకు భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు గౌరవ సలహాదారుగా వ్యవహరించనున్నారు. మహాసభలను విజయవంతం చేసేందుకు ఉపాధ్యాయులు, సంఘ నాయకులు, విద్యారంగ అభివృద్ధిని ఆకాంక్షించే వారందరూ సహకరించాలని నిర్వాహకులు కోరారు.

## ఢిల్లీలో తెలంగాణ ప్రజాప్రతినిధుల నిరసనలో పాల్గొన్న వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి




కాజీపేట్, అక్షిత ప్రతినిధి : దేశ రాజధాని ఢిల్లీలోని బరాఖంబా మెట్రో స్టేషన్ వద్ద ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్రానికి చెందిన ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, డీసీసీ అధ్యక్షులతో కలిసి నిరసన కార్యక్రమంలో పాల్గొన్న వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి .

ఈ సందర్భంగా నాయిని మాట్లాడుతూ సీఈసీ జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.